# ఎండమావి



"ఇవాళ నీ కథ చెప్పవలిసిందే, సారథీ" అన్నాడు కరుణాకరం సీసాలో మిగిలిన విస్కీ గ్లాసుల్లో పోస్తూ.

"ఇంత మంచి సమయంలో కథలు, పురాణాలు ఏమిటోయ్! . . . కేరీ ఆన్" అన్నాడు సారథి జీడిపప్పు కాస్త నోట్లో వేసుకుని.

"నో . . . నో, సారథీ! ఇవాళ నీ కథ చెప్పవలిసిందే"_ పురుషోత్తం పట్టుపట్టేడు.

ఇవాళ ఇక తప్పించుకోవటం సాధ్యంకాదని గ్రహించాడు సారథి. అయినా చివరి ప్రయత్నం చేసేడు.

"ఇక తప్పదా?"

"బ్రదర్! అందరి బ్రతుకులు కథలేలే! నీవు కథకుడివి. నీవు చెబితే వినాలని అడుగుతున్నాం. చెప్పాలంటే చెప్పు, లేకపోతే లేదు." కరుణాకరానికి కోపం వచ్చింది. ఆ విషయం అతని మాటలే చెబుతున్నాయి. కరుణాకరానికి కోపం వస్తే చాలా గమ్మత్తుగా ఉంటాడు. అసలే ఎరుపుగా ఉంటాడేమో మనిషి కందగడ్డ అయిపోతాడు. అతన్నే చూస్తు ఉన్నాడేమో, పురుషోత్తం మాటలకు ఈ లోకంలోనికి వచ్చాడు సారథి.

"పోనీలేరా, కరుణా! సారథిని బలవంతం చెయ్యకు. వాడి కిష్టమయినప్పుడే చెబుతాడు." ఆ గొంతులో నిష్ఠూరం స్పష్టంగా తొంగిచూస్తున్నది.

'ఎందుకో నా కథ తెలుసుకోవాలని వీళ్లకు ఇంత పట్టుదల! వీళ్లకు తెలియదు డాక్టరు వద్దన్నా గతం మరిచిపోవటానికి తాగుతున్నానని. మరిచిపోవాలని ప్రయత్నం చేస్తున్నా మరిచిపోలేని గతం గుర్తుకు తెచ్చి . . . ఓ . . . వీళ్లకు తెలియదు, భగవాన్!'

"ఆల్‌రైట్! చెబుతాను. కాని ఇది కథకాదు కాబట్టి మధ్యలో ఎవరూ ప్రశ్నలు వేసి అడ్డు తగలకూడదు...ఎగ్రీడ్" అన్నాడు సారథి.

"ఓ యస్." ముక్త కంఠంతో వచ్చింది జవాబు.

"సరే, చెబుతాను. ఇది నిజం కాబట్టి ఎక్కడనించి ప్రారంభించాలో తెలియడంలేదు" అన్నాడు సారథి చివరి గుక్క తాగేసి ఖాళీగ్లాసు టేబుల్‌మీద పెడుతూ.

"నా జీవితంలో శకుంతల ప్రవేశించకపోతే ఈనాడు ఈ బారులో కూర్చొని మీకు నా కథ వినిపిస్తూండేవాడినే గాదు. అసలు శకుంతలతో పరిచయం ఎలా అయిందో చెప్పేముందు ప్రకాశంతో నా పరిచయం గురించి చెప్పాలి." సారథి ఓ నిమిషం చెప్పటం ఆపి పురుషోత్తం, కరుణాకరాల వైపు చూసేడు. పురుషోత్తం కుర్చీలో కొద్దిగా కదిలేడు. కరుణాకరం కుతూహలంతో ముందుకు వంగేడు.

"ప్లీజ్... వన్ మినిట్ ..." అని కరుణాకరం లేచి బేరర్‌ను పిలిచి ఇంకో "డింపుల్స్"కు ఆర్డరిచ్చి వచ్చేడు.

"నాకు నా అనేవాళ్లు లేరు. పుట్టింది ఏ ఊరో గుర్తులేదు గాని పెరిగిందిమాత్రం గుంటూరులో. నేను పుట్టగానే అమ్మ పోయింది. నన్ను అమితంగా ప్రేమించింది ఒక్క మా నాన్నే. ఆయనకు వయస్సు ఉన్నా, ఎంతమంది మళ్లీ పెళ్లిచేసుకోమని చెప్పినా నాకోసమని ఆయన చేసుకోలేదు. అమ్మ పోయాక మేమున్న పల్లెటూరు వదిలి గుంటూరు వచ్చేము. మా నాన్నకూడా వ్యవసాయం మానేసి బిజినెస్ చేసి యుద్ధకాలంలో రెండు చేతులా ఆర్జించాడు. ఇంకెవరి కన్న అటువంటి తండ్రి దొరుకుతాడో, లేదో గాని నాకుమాత్రం ఏ కష్టం కలగకుండా కంటికి రెప్పలా చూసుకునేవాడు. అటువంటి నాన్న స్కూల్లో చదువుకునే రోజుల్లో హఠాత్తుగా హృద్రోగంతో కన్ను మూసేడు. నాకు చదువుమీద ఇంటరెస్టు తగ్గిపోవడానికి ఆ షాకే కారణం. ఏదో చదువుతున్నాను. అంతే! చదవాలనే ఉత్సాహం తగ్గిపోయింది. కడుపులో చల్ల కదలకుండా తిని కూర్చునే ఆస్తి ఉంది. కాని ఉత్సాహం నశించింది. మా నాన్న పోవటంతో ఒక నిర్లిప్తత ఆవరించింది. ఎవరితోనూ మాట్లాడేవాణ్ణి కాను. ఒక ఆట లేదు. ఒక హాబీ లేదు. అలా గడిచిపోయింది స్కూలు జీవితం. స్కూలు చదువయిపోగానే కాలేజీలో చేరేను. నాకు ప్రకాశంతో పరిచయమయింది కాలేజిలోనే. అతనితో పరిచయం కూడా చాలా గమ్మత్తుగా అయింది. ఇద్దరు ఒక గ్రూపుకాదు సరికదా ఒక క్లాసుకూడా కాదు."

చెబుతున్నది ఆపి ఇద్దరివైపు చూసేడు సారథి. రూములో నిశ్శబ్దం చిక్కగా కదులుతూంది. సారథి దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచాడు. కరుణాకరం ఒక నిమిషం ఆగి సారథి వారిస్తున్నా వినకుండా గ్లాసులో వంచాడు. కొద్దిగా సిప్‌చేసి సారథి మళ్లీ ప్రారంభించాడు.

"ప్రకాశంతో పరిచయం ఎలా అయిందనికదూ చెబుతున్నది. బి. ఎ. రెండవ సంవత్సరంలో ఉన్నప్పుడనుకుంటూ ప్రకాశంతో పరిచయమయింది. అప్పుడతను ఫైనలియర్ బి. యస్‌సి. లో ఉండేవాడు. నాకు చదువుమీద శ్రద్ధ లేకపోయినా కథలు చదవాలన్నా, వ్రాయాలన్నా చాలా ఇష్టం ఉండేది. ఒకసారి కాలేజీలో

కథల కాంపిటీషన్ పెట్టారు కాలేజీ మ్యాగజైన్‌కని. నేనూ పాల్గొన్నాను. అంతేకాదు, ఫస్టు ప్రయిజు వచ్చింది. నన్ను వెతుక్కుంటూ ఒకనాడు మా క్లాసుకు వచ్చేడు. అతడు మా కాలేజీలోనే చదువుతున్నాడని తెలుసుగాని, అంతకుతప్ప అతన్ని గురించి నాకేమీ తెలియదు. నేరుగా గార్డెన్‌లోకి దారితీసేడు. నిశ్శబ్దంగా అతన్ని అనుసరించేను.

"కంగ్రాచ్యులేషన్స్, సారథిగారూ! మీ కథ చదివేను. అద్భుతంగా ఉంది" అన్నాడు లాన్సులో కూర్చుంటూ.

నాకు నవ్వు వచ్చింది. క్లాసులోంచి పిలుచుకు వచ్చింది ఇందుకా అనుకుని చిన్నగా నవ్వేను.

"క్లాసు డిస్టర్బ్ చేసినందుకు క్షమించండి. మీ కథమీద నా అభిప్రాయం చెప్పేదాకా మనసూరుకోలేదు."

"థాంక్స్" చెప్పేను.

"మీ కథ అసలు మా గురించే వ్రాసేరా అనుకున్నాను. చాలా సహజంగా ఉంది."

ఉలిక్కిపడ్డాను. నా కథ గుర్తుకు తెచ్చుకున్నాను. దానిలో నేను వ్రాసినది ఒక సవతితల్లి సవతి పిల్లలను ఎలా కష్టాలు పెడుతుంది, పిల్లలు ఎలా పెద్దవాళ్లయి చివరకు సుఖపడతారు అన్న ప్లాటు తీసుకొని.

"నాకు కథలు వ్రాయటం అంటే చాలా ఇష్టం. కొన్నాళ్లు ట్రై చేసి మానేశాను. పంపింది పంపినట్లు తిరిగి వచ్చేవి."

"ఫరవాలేదు. ఇప్పుడు పేరున్న రచయితలవి కూడా ఒకనాడు తిరిగివచ్చినవే. ప్రయత్నంచేయండి" అన్నాను.

మా సంభాషణ కథలమీదికి దొర్లింది. చాలా సేపటివరకు కథలను గురించి, కథకులను గురించి మాట్లాడుకుంటూ కూర్చున్నాం.

చివరకు లేస్తూ "మా ఇంటికి రావాలండి మరొకసారి" అన్నాడు.

"నాకు ఇలా ఒకరింటికి పోవాలన్నా, అపరిచితులతో మాట్లాడాలన్నా బిడియము, బెరుకులాంటివి లేవు గాని, అంత ఇష్టం ఉండదు. క్షమాపణలతో ఆ విషయమే చెప్పేను. కాదు కూడదని పట్టుపట్టి ఆ రోజు సాయంత్రమే వాళ్లింటికి తీసుకువెళ్లాడు.

"దారిలో వాళ్లింటి విషయాలు చెప్పేడు. ఎవరూ ఆత్మీయులు లేనట్లు నా దగ్గిర చెబుతూంటే . . . నేను ఏమి మాట్లాడాలో తెలియక వింటూ ఉండిపోయాను. ఇతరులు తమ కష్టాలు చెప్పుకునేది సహాయం ఆశించికాదు, కొద్దిమాత్రం సానుభూతి కోసమన్న విషయం నాకు తెలుసు. వాళ్లమ్మకు అతను, అతని చెల్లెలేట పిల్లలు. వాళ్ల చిన్నప్పుడే ఏదో విషజ్వరంతో వైద్య సదుపాయాలు లేక కళ్లు మూసిందిట ఆమె. తరవాత వాళ్ల నాన్న మళ్లీ పెళ్లి చేసుకున్నాడుట. మొదట్లో సవతితల్లి బాగా చూసినా తరవాత తరవాత కథల్లో, సినిమాల్లోలా కష్టపెట్టేది. ఆ విషయం తెలుసుకుని వాళ్ల మామయ్య తనతో గుంటూరు తీసుకువచ్చేసేడుట. వాళ్ల నాన్నవాళ్లు పల్లెటూరులోనే ఉన్నారుట. నెలకు ఇంత అని డబ్బు పంపిస్తాడు చదువులకని. చెల్లెలు పెళ్లి విషయంలో కూడా పట్టించుకోడట. ఇలా చాలా విషయాలు చెప్పుకుంటూ వచ్చేడు. కాని నేను ఆసక్తిగా వినలేక పోయాను. నా మౌనం గమనించినట్లున్నాడు—'క్షమించండి. మా గొడవలు చెప్పి విసిగించినట్లున్నా—' అన్నాడు చివరికి.

ఎండమావిని చూచి సరస్సు అని భ్రమించి, ఆ నీరు తాగి దప్పిక తీర్చుకోవాలని ప్రయత్నించడం అవివేకం. అల్లంతదూరంలో ఎండమావిలో మనిషి కనిపిస్తే సంతోషిస్తాం. ఆ వ్యక్తికి ఇవతలి వ్యక్తి అలాటి ఎండమావిలోనే ఉన్నట్లు కనిపిస్తుంది. అది ఇవతలి వ్యక్తి ఎన్నడూ గ్రహించడు.

"ఆ రోజే శకుంతల పరిచయమయింది. శకుంతల ఎవరో మీ రూహించే ఉంటారు. శకుంతల ప్రకాశం చెల్లెలు. అందంగా లేకపోయినా చామనచాయలో ఉంది. ముఖంలో కళ ఉంది. మనిషికూడా చాలా నిరాడంబరంగా ఉంది. తను ఉమెన్సు కాలేజీలో చదువుతున్నదిట. నా కథలంటే ఇష్టంట. తనకూ నేర్పమంది ఎలా వ్రాయాలో. చక్కగా బిడియంలేకుండా మాట్లాడింది.

"నా జీవితంలో ప్రవేశించిన మొదటి స్త్రీ శకుంతల. ఆఖరి స్త్రీ బహుశః ఆవిడే కావచ్చు.

"తరుచు ప్రకాశంకోసం వెళ్లి వస్తూండేవాణ్ణి. నేను వాళ్ల కుటుంబంలో ఒకడినయ్యాను. కొత్తలో ప్రకాశం లేకపోతే వచ్చేసేవాడిని. కాని శకుంతల ఇచ్చిన చనువుతో ప్రకాశం లేకపోయినా ఇద్దరం కలిసి ఏవేవో కబుర్లు చెప్పుకునేవాళ్లం. నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేను వెళ్తున్నది ప్రకాశం కోసమా? లేకపోతే ఆ వంకతో శకుంతలను చూడటానికా? రెండవదే నిజమని చెప్పింది మనస్సు. ఒక రోజు శకుంతలను చూడలేకపోతే నా మనసు మనసులో ఉండేదిగాదు.

"నేను ఫైనలియర్‌కు రావటం, ప్రకాశం బి. ఎస్‌సి. లో క్లాసు వచ్చి ఎం. ఎస్‌సి. కి సాగర్ పోవడం, శకుంతలకూడా ఫస్టియర్‌లో చేరడం — వరసగా జరిగిపోయాయి. నా మీద ఒక కొత్త రకమయిన బాధ్యత పెట్టి వెళ్లాడు ప్రకాశం. శకుంతలను కాస్త కనిపెట్టుకుని ఉండమని చెప్పేడు. అలాగని రోజు శకుంతలను చూడటానికి వెళ్లివస్తూండేవాడిని. నా మనస్సులో ఉద్దేశ్యం శకుంతలకు చెప్పలేకపోయాను గాని, ఆమె అంగీకరిస్తే తప్పకుండా పెళ్లిచేసుకుందామనుకున్నాను.

"కాని . . . కాని ... నాకు ఆ సంవత్సరమే క్షయ వచ్చింది." సారథి చెబుతున్నది ఆపి అందరి ముఖాలలోకి చూసేడు. కరుణాకరం ముందుకు వంగి వింటున్నవాడల్లా వెనక్కి జారగిలబడ్డాడు.

"ఏరా, కరుణా! నా పక్కన కూర్చుంటే నీకూ అంటుతుందని భయపడుతున్నావా?" నవ్వుతూ అన్నాడు సారథి. "ఇప్పుడు నీకన్న ఆరోగ్యంగా ఉన్నానులే!"

**మజుందార్**

"ఛ. ఛ. అదికాదురా, ఫూల్! ఇంకేముంది నీ కథ అయిపోయింది గదా అని." సారథి పెదవుల చివర సన్నటి నవ్వొకటి కనిపించింది. "ఏమిటి తెలిసింది?"

"పెళ్లి చేసుకోమని అడిగుంటావు. టి. బి. పేషెంట్‌వు నిన్ను చేసుకోవటం ఏమిటని ఉంటుంది? అవునా?"

"నీ ముఖం. అలా అనే ఉంటే శకుంతలను మరిచి పోయే ఉందును. నోరు మూసుకుని విను" అన్నాడు సారథి.

"నేను మదనపల్లి శానటోరియంలో చేరేను. నాకు ధైర్యంచెప్పి చేరమని ప్రోత్సహించింది ఎవరో తెలుసా? శకుంతల. నాకు తలుచుకుంటే ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉంటుంది నాకు క్షయ ఎలా వచ్చిందా అని! ముందు దగ్గు వచ్చేది. అశ్రద్ధచేసేను. తరవాత తరవాత జ్వరం వస్తూండేది. తెలిసిన డాక్టరు ఒకాయనకు చూపెడితే 'ఇస్నోఫీలియా' గా డయాగ్నైజ్ చేసేడు. దానికి సంబంధించిన ట్రీట్‌మెంటే ఇచ్చాడు. ఎన్ని రోజులకు తగ్గకపోతే ఏవో టెస్టులు చేసి టి. బి. అని నిర్ధారణ చేసేడు. శానటోరియంలో చేరమని సలహా ఇస్తూ తెలిసిన డాక్టరు మరో ఆయనకు ఉత్తరం కూడా వ్రాసి ఇచ్చాడు. అదృష్టవంతుణ్ణి, లేత దశలోనే కనుక్కున్నారు."

మధ్యలో చెబుతున్నది ఆపి అన్నాడు సారథి: "జరగాలే గాని క్షయ అంత అందమయిన జబ్బు లేదనుకోండి.

నాలా లేత దశలోనే ఉన్నవారిని కొందరిని ఒకే వార్డులో ఉంచారు. నేనున్న కాటేజీలో రెండే బెడ్లు ఉన్నాయి. నా పక్క బెడ్డుమీద లక్ష్మీపతి అని నాలా చిన్నవయస్సులోనే టి. బి. వచ్చిన మరొకతను ఉన్నాడు. చాలా సరదాగా ఉండేవాడు. అటువంటి వ్యాధితో బాధపడుతూ కూడా అంత హుషారుగా ఎలా ఉండేవాడా అని ఇప్పటికీ నాకు సందేహమే!

ఆ వాతావరణమే చాలా బాగుంటుంది. తెల్లటి దుస్తుల్లో డాక్టర్లు, నర్సులు, వారి సేవలు, వచ్చి పోయేవారి పరామర్శలు, రాత్రిపూట అక్కడక్కడ రోగుల దగ్గులు, టెంపరేచర్ చార్టులు, ఎప్పటికప్పుడు ఎక్స్—రే టెస్టులు, బ్లడ్ టెస్టులు—అదంతా ఒక లోకమనుకో!

నాకు వారానికి ఒక మారయినా శకుంతలనించి ఉత్తరం రాకపోతే మనస్సంతా ఎలాగో అయిపోయేది. చాలా పిచ్చి ఆలోచనలు వచ్చేవి. క్షయరోగినని తెలిసినపుడు నాలో "ఇన్ఫీరియారిటి కాంప్లెక్సు" ప్రవేశించింది. 'నేను ఎవరికీ అక్కర్లేదు' అనే భావం నాలో వేరులు పాతుకోసాగింది. కాని నాకు శకుంతల ప్రోత్సాహం ఇచ్చింది. జీవితంమీద ఆశ కలిగించింది. నాలో బ్రతకాలని కోరిక వచ్చేలా ఉత్తరాలు వ్రాసేది. ఆ ఉత్తరాలు చదువుతూ ప్రొద్దుపుచ్చుతూండేవాడిని. నా ప్రక్క రోగులను ఎవరో ఒకరు వచ్చి పరామర్శించి పోతూండేవారు. కాని నన్నలా పరామర్శించేవారు ప్రకాశం, శకుంతలలు మాత్రమే. అదీ ఉత్తరాలద్వారానే. అవే నాలో ఆశాజ్యోతి వెలిగించాయి.

తరవాత కొన్ని రోజులకు శకుంతల వచ్చింది. ఆ క్షణంకోసం నిమిషాలు యుగాలుగా గడిపేను. వచ్చిన రోజునుంచి నా బాగోగులు అన్నీ తనే చూసింది. టయిముకు మందివ్వడం, నిద్రపోకుండా కబుర్లు

'ఔను. మీకు మనుషులని కష్టపెట్టడం చూసి చెప్పండి. ఏమీ కానా? వట్టి స్నేహితులమనే కూడా తెలుసని ఈ స్నేహితురాలికి ఇంతవరకు అనిపిస్తున్నదా? నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనన్న తెలియదు.' కటువుగా అంది స్నేహితురాలన్న మాట మాట! అది నా దురదృష్టం! మనషుల మనస్సులతో...'



పూలచాలూ - నీటివాలూ

ఫోటో— ఆర్. ఉదయభాస్కర్ (తిరుచ్చి - 14)

చెప్పడం—అన్ని సపర్యలు చేసింది. నాకు జీవితంలో శకుంతల అవసరం ఎంతయినా ఉన్నదనిపించేది. ఆమె లేకుండా బ్రతకలేని స్థితికి వచ్చాను. కాని ఎలా అడగను ఈ క్షయరోగిని పెళ్లిచేసుకోమని? నా స్థితి చూసి సేవ చేస్తున్నదేమో? అనాథనని ధైర్యం చెప్పిందేమో! 'మిమ్మల్ని ప్రేమించాను. కాని వేరే ఉద్దేశ్యంతోగాదు... క్షమించండి' అని జవాబు ఇస్తే ఇప్పుడున్నంత నిర్మలంగా కూడా ఉండలేము. ఈ సంఘర్షణలో నలిగి పోతుండేవాణ్ణి.

నేను చాలాసార్లు వారించాను, 'శకుంతలా! ఇది అంటువ్యాధి. దగ్గిరికి రాకు. ప్లీజ్' అని. కాని మళ్లీ ఆమె చేయి నా హృదయంమీద పెట్టుకు పడుకోపోతే నిద్రపోలేను.

దానికి ఏం జవాబు చెప్పేదో తెలుసురా, కరుణా! 'మీతో మాట్లాడినంతమాత్రాన నాకేం సోకదులెండి' అని వారిస్తున్నా వినకుండా నా దగ్గిర కూర్చొనేది. తలక్రింద చేయిపెట్టి మందు తాగించేది.

ఆ రోజు . . . అదే మరునాడు తను వెళ్లిపోతుం దనగా ఆ సాయంత్రం నా దగ్గిరికి వచ్చింది. పక్కబెడ్ లక్ష్మీపతి లేడు. చల్లగాలికి గార్డెన్‌లో కూర్చున్నాడు. గదిలో ఎవరూ లేరు, నేనూ శకుంతలా తప్ప. దిండుకు ఆనుకొని బెడ్‌మీద కూర్చుని ఉన్నాను. శకుంతల దగ్గిరికి వచ్చింది. స్టూల్‌బెడ్ దగ్గిరికి లాక్కుని కూర్చుంది.

'రేపు నేను వెళ్లిపోతున్నాను' అంది. ఉలిక్కిపడి ఆమె ముఖంలోకి చూసేను. నీకు క్షయ ముదిరింది. ఇంక ఎన్నాళ్లో బ్రతకవు అన్నా అంత బాధపడేవాణ్ణి గాను.

నేనేం మాట్లాడలేదు.

మామధ్య కాస్సేపు నిశ్శబ్దం రాజ్యమేలింది. బయట చీకట్లు ముసుగు సవరించుకుంటున్నాయి. కిటికీలోంచి చల్లటిగాలి లోపలికి వస్తున్నది. అక్కడక్కడ రోగుల దగ్గులు వినబడుతున్నాయి. గాలికి లోపలున్న కాలెండరు అటూ ఇటూ ఊగి ఆగిపోయింది.

'విన్నారా? నేను రేపు వెళ్లిపోతున్నాను. మా కాలేజీ కొద్ది రోజుల్లో తెరుస్తారు.' గదిలో లైటు వేయటానికి లేచింది.

'వద్దు, శకుంతలా. లైటు వేయకు' అన్నాను. నా ముఖంలో భావాలు తను చదవటం నాకు ఇష్టం లేదు.

దూరంగా శానటోరియం వ్యాను రోగిగాండ్రింపులా శబ్దం చేసుకుంటూ వెళ్లిపోయింది.

'నన్ను గుర్తుపెట్టుకుంటావా, శకుంతలా?' నా కంఠం సన్నగా వణుకుతూంది.

'ప్రయత్నిస్తాను' అంది కిటికీలోంచి బయటకు చూస్తూ.

'ఔనులే! శకుంతలా! మీకు కాలేజీ తెరుస్తారు. మళ్లీ రికార్డులు, చదువులు, పరీక్షలు. . . నాకు మాత్రం ఎవరున్నారు, శకుంతలా నీవు, ప్రకాశం తప్ప స్నేహితులు!' ఒత్తి పలుకుతూ.

'శకుంతలా!'

'లేకపోతే ఏమిటండి? నేను మీకేమీ కానా? నన్ను

"శకుంతల కంఠం బొంగురుపోయింది. తల తిప్పి కిటికీలోనించి బయటికి చూసింది.

నేను అప్రతిభుణ్ణయ్యాను. అంత చల్లటిగాలి

జుత్తును ఒత్తుగా, అందంగా
పెంచడానికి ఉపకరించేది

లయజు

హెయిర్ క్రీమ్

జుత్తు అందంగా వుండాలని కోరుకొనేవారు ఎంచుకొనేది లయజు స్నానంచేసిన తర్వాత కొంచెం లయజు రాసుకుంటే ఎంత బిరుసు జుత్తు అయినా మెత్తగా, ఒత్తుగా, మెరుస్తూ రోజల్లా అల్లాగే అందంగా వుంటుంది.

కలకత్తా కెమికల్‌వారి ఉత్పత్తి




CTC-8 TEL

వీస్తున్నా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాననిపించింది.

'శకుంతలా!'

శకుంతల మాట్లాడలేదు.

'శకుంతలా!'

'ఊఁ' అంది తల తిప్పకుండానే. నా హృదయం వేగంగా స్పందిస్తోంది. నేనేదో లోకాల్లో తేలిపోతున్నాను. 'నేనంత అదృష్టవంతుణ్ణా?' అడిగాను.

శకుంతల తల తిప్పి నా వంక చూసి కళ్ళు తుడుచుకుంది.

మరునాడు తను వెళ్ళిపోయింది.

నాకు పూర్తిగా తగ్గిపోయింది. బలానికి టానిక్కులు, ఇంజెక్షన్లు ఇస్తున్నారు. ఇంకో పది పదిహేను రోజుల్లో డిస్‌ఛార్జి అవుతాను. ఆ ఘడియకోసం వేయికళ్లతో ఎదురుచూసేను. ఎప్పుడు డిస్‌ఛార్జి అవుతానా, ఎప్పుడు శకుంతల చేతుల్లో వాలిపోదామా అని మనస్సు ఉరకలు వేసేది. ఆ విషయమే శకుంతలకు వ్రాసేను. నేను ఇంత త్వరగా కోలుకోడానికి కారణం నిస్సందేహంగా శకుంతలే!

కాని . . . రెండు రోజుల్లో డిస్‌ఛార్జి అవుతాననగా, ఒక దురదృష్టకరమయిన సంఘటన జరిగిపోయింది. ప్రక్కబెడ్డు లక్ష్మీపతి హఠాత్తుగా ఆ రాత్రి రక్తం వాంతి చేసుకుని, డాక్టర్లు ఎటెండ్ అయ్యేలోపలే చచ్చిపోయాడు. చెప్పానుగా? అతనూ వయస్సులో ఉన్నవాడే! భార్య, ఒక ఏడాది పాప ఉన్నారు. అతనికి ఎడమ లంగ్ ఆపరేషన్ చేసేరు. కొద్దిగా నీరసంగా కనపడ్డా కోలుకుంటున్నాడు. . . . కాని హఠాత్తుగా చచ్చిపోయాడు. పాపం! మంచివాడు.

కాని అతని మరణం నాలో ఆలోచనలు రేపింది. అతని శవంమీద పడ్డ ఆ భార్య ఏడుపు చూడలేకపోయాను. అంత చిన్న వయస్సులో ఆమె అలా దుఃఖిస్తుంటే ... ఆ స్థితిలో శకుంతలను ఊహించి చూసేను. అంతే! హృదయం ఎవరో పిండినట్లయింది. శకుంతలకు ఈ స్థితి కలుగకూడదు, భగవాన్! శకుంతల నుదుటి కుంకుమతో, పిల్లా పాపతో కలకలలాడుతూ ఉండాలి. కాని ఈ స్థితిలో గాదు, భగవాన్ . . . ఒక క్షయరోగి ఆమెకు తగడు. . . ఈ విషయమై స్థిర నిశ్చయానికి వచ్చేను.''

అంతే! డిస్‌ఛార్జి అయ్యాక మళ్ళీ శకుంతలను కలుసుకోలేదు. 'నన్ను చేసుకుని నీవు సుఖపడలేవు. మరొక యోగ్యుణ్ణి, ఆరోగ్యవంతుణ్ణి చేసుకో' అని, సౌభాగ్యవతిగా ఉండమని దీవిస్తూ ముఖం చూపలేక ఉత్తరం రాసి పడేశాను. దానిలో లక్ష్మీపతి మరణం కూడా వర్ణించాను. నాకు తెలుసు . . . కొంతకాలానికయినా నా నిర్ణయానికి శకుంతల హర్షిస్తుందని... కాని. . . ఈ నిర్ణయం తీసుకోవటంలోనే పొరపాటు పడ్డాను.''

ఇంతసేపు ఓపికగా విన్న కరుణాకరం పెద్ద నిట్టూర్పు విడిచాడు. కుర్చీ వెనక ఒక చేయి పెట్టి ముందుకు జరిగాడు. సారథి నుదుట పట్టిన చిరుచెమట జేబురుమాలుతో ఒత్తుకున్నాడు.

''శకుంతలను మరిచిపోదామని ప్రయత్నించాను. కాని కుదరలేదు. కుదరదు కూడా. నన్ను నేను మరిచిపోగలనేమోగాని శకుంతలను ఎలా మరిచిపోగలను? అసాధ్యం. . . మనం ఎవరి చిత్రమన్నా మన మనస్సులోంచి తొలగించటానికి పూనుకుంటే అది మరింతగా

…న్నవేంకుని కూర్చుంటుంది ఉద్యోగం అవసరం లేకపోయినా పత్రిక ఆఫీసులో చేరేను. డాక్టరు వద్దన్నా వినకుండా తాగుతున్నాను. ఎందుకు? శకుంతలను మరిచిపోవటానికి. మరిచిపోలేకపోయినా ప్రయత్నిస్తున్నాను. కాని ఈమధ్య రచయితల కాన్ఫరెన్సుకు తిరుపతి వెళ్లినప్పుడు ప్రకాశం కనపడ్డాడు."

కరుణాకరం, పురుషోత్తం ఏదో ముఖ్యమయిన విషయం వినబోతున్నట్లు ముందుకు వంగేరు.

"అతన్ని కలుసుకుని చాలాకాలమయిందేమో చాలా కబుర్లు చెప్పుకున్నాం. తనకు ఎమ్. ఎస్‌సి. కాగానే తిరుపతిలో లెక్చరర్ పని దొరికిందట. ఇంకేవో విషయాలు చాలా చెప్పేడు. మనసులో శకుంతలను గురించి అడుగుదామని ఉంది. కాని అడగలేకపోయాను. ప్రకాశం చెప్పినదంతా విని చివరికి ప్రశ్నించేను, 'నీకు పెళ్లయిందా?' అని.

నాకు కావలసినది ప్రకాశం పెళ్లి సంగతికాదు. శకుంతల పెళ్లి విషయం కావాలి. ఎందుకో మీా చెల్లెలికి పెళ్లయిందా అని అడగటానికి ధైర్యం చాలలేదు. ఆ విషయం తెలుసుకోవటానికి ఇది ప్రయత్నం మాత్రమే.

ముభావంగా 'లేదు' అన్నాడు.

నాకు కుతూహలం ఎక్కువయింది. 'అదేం?' అన్నాను.

'చెల్లాయి పెళ్లి కాందేనా?'

ఎవరో చెంపమీాద ఛెళ్లున కొట్టినట్లు ఉలిక్కిపడ్డాను. పిల్లా పాపలతో సుఖంగా ఉందని ఆశిస్తున్న నా ఊహ పటాపంచలయింది.

'సంబంధాలు దొరకలేదా?' లాటి ప్రశ్నలు వేయటానికి తెగించలేకపోయాను. కాని మనసు ఊరుకోలేదు. అప్రయత్నంగా 'ఏం?' అన్నాను.

'దేనికయినా అదృష్టం ఉండాలి సారథీ!' అన్నాడు. అది నన్ను ఉద్దేశించి అనలేదుగదా అనిపించింది. కాని అతనిలో అంత నైరాశ్యం నేనింతకుముం దెప్పుడు చూడలేదు.

ఇంటికి రమ్మని మరి మరీ బలవంతంచేసేడు. ఒకవైపు వెళదామని ఉన్నా శకుంతలతో మాట్లాడవలసి వస్తుంది అన్న భయంతో వెళ్లలేదు. నా అడ్రసు తీసుకున్నాడు. మరునాడు ఆదివారం కాబట్టి తీరికగా ఉంటుంది, కలుస్తానని చెప్పి వెళ్లిపోయాను. అంతే! అక్కడ ఒక నిమిషం ఉండలేకపోయాను. ఆ రాత్రే హైదరాబాదు బస్సు ఎక్కేసేను."

సారథి చెబుతున్నది ఆపేడు. ఒకసారి అరచేతితో ముఖం తుడుచుకున్నాడు. గ్లాసులో మిగిలిన విస్కీ కూడా తాగేసేడు. కరుణాకరం, పురుషోత్తం ఉత్సుకతతో సారథివంక చూస్తున్నారు. గాలి నిలబడిపోయినట్లుగా ఉంది.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ పురుషోత్తం నవ్వులూ అన్నాడు: "పోనీ, నీవు చేసుకుంటానని వ్రాయకపోయావా?"

"అలాగే వ్రాద్దును . . ."

"మరి . . ."

"శకుంతల ఇప్పుడు లేదు . . . చచ్చిపోయింది."

"ఆఁ . . ."

"ఔను. టి. బి.తో!" ★


# కాల్గేట్‌తో రోజంతా చెడ్డ శ్వాసను నిరోధించండి దంతక్షయాన్ని నివారించండి!




**ఎందుచేతనంటే: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒక్కసారి తోమినంతనే 85% వరకు నోటి దుర్వాసనను మరియు దంతక్షయ కారకులైన సూక్ష్మ క్రిములు తొలగిపోవును.**


కాల్గేట్ 10 మందిలో 7 గురి చెడ్డ శ్వాసను వెంటనే అరికట్టినదని మరియు కాల్గేట్ పద్ధతిలో భోజనానంతరం పళ్లు తోముకొనుట వల్ల దంతశాస్త్ర చరిత్రలో మునుపు ఎన్నడూ ఎరుగనంత ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టిందని శాస్త్రపరీక్షలు నిరూపించాయి! కోల్గేట్‌లో మాత్రమే యీ ఋజువు ఉన్నది.




మీకు పౌడరు కావాలంటే, ఈ ప్రయోజనాలన్నింటినీ కాల్గేట్ టూత్ పౌడరు వల్ల పొందండి... ఒకరకాన్ని కాలం తరబడి వస్తుంది!

ఎంతో చక్కని పిప్పరమెంటు రుచి కూడా — కాల్గేట్‌తో సక్రమంగా పళ్లు తోముకొవటం పిల్లలకు చాలా ఇష్టం.




శుభ్రతకు, తాజా శ్వాసకు, ధవళ దంతాల కోసం .. ప్రపంచంలోని ఏ ఒక్క ఇతరటూత్‌పేస్టు కన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

OC G 38 TL